కన్నులపండువగా గోల్కొండ బోనాలు

బోనాల ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడుతున్న మంత్రి కండ సురేఖ, చిత్రంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం ప్రభాకర్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు

కోటలో కొలువైన ఎల్లమ్మ అమ్మవారు

కోటకు బోనాలతో తరలి వస్తున్న భక్తులు

మెహిదీపట్నం, జూలై 7: గోల్కొండ ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం ఆషాఢ బోనాలు ప్రారంభమయ్యాయి. లంగర్‌హౌస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన వేదికపై నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్, జిల్లా ఇన్‌చార్జి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వ సలహాదారు చెన్నారెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హన్మంత్‌రావు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్‌కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు, బంగారు బోనం సమర్పించారు. సాయంత్రం గోల్కొండ బంజారాదర్వాజ నుంచి కులవృత్తుల సంఘం అధ్యక్షుడు సాయిబాబాచారి, నాయకులు రాజువస్తాద్, నాగాబాయి, శ్రీకాంత్‌చారి ఆధ్వర్యంలో నజర్ బోనాన్ని అమ్మవారికి సమర్పించారు. దక్షిణపశ్చిమ మండలం డీసీపీ ఉదయ్ కుమార్‌రెడ్డి, సిరుగుమల్లె రాజువస్తాద్, కాంగ్రెస్ ఇన్‌చార్జి ఉస్మాన్‌బిన్ అల్ హజరి, నాయకులు జీవన్‌సింగ్, సత్యంరెడ్డి, నాగేశ్వర్ రావు, ఉత్సవ కమిటీ సభ్యులు చంటి బాబు, శోభాపాండే, రేణుక, గరిశె నరేశ్, అనిల్‌యాదవ్, కామళ్ల రాధిక పాల్గొన్నారు. తెలంగాణ కుమ్మరుల సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి 501 బోనాలను సమర్పించారు. ఎంపీ ఈటల రాజేందర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్సాహంగా తొట్టెల ఊరేగింపు..

సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో లంగర్ హౌస్ చౌరస్తా నుంచి తొట్టెల ఊరేగింపు కళాకారుల ఆటపాటలతో ఉత్సాహంగా సాగింది. చోటా బజార్ నుంచి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించి, కోటపై ఉన్న జగదాంబిక మహంకాళి ఆలయంలో తొట్టెల సమర్పణతో తొలి బోనం ముగిసింది.

కిటకిటలాడిన గోల్కొండ కోట..

ఎల్లమ్మను దర్శించుకోవడానికి భక్తులు తరలి రావడంతో కోట కిటకిటలాడింది. బాలహిస్సార్, క్లాపింగ్ పోర్ట్, నగీనా బాగ్, నాగదేవత పుట్ట ప్రాంతం, మెట్లు ఎక్కే చోట, రాందాస్ బందీ ఖాన ఆలయం భక్తులు, సందర్శకులతో కళకళలాడాయి. ఈవో శ్రీనివాస రాజు పర్యవేక్షించారు.

దారి మళ్లింపులతో ప్రజల బేజార్..

రోడ్లను ఎక్కడికక్కడ మూసివేయడం, బారికేడ్లు అడ్డంగా పెట్టి వాహనాలను అనుమతించకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. గల్లీలు, బస్తీలు తిరిగి గోల్కొండకు అతికష్టంతో వచ్చామని భక్తులు వాపోయారు. పార్కింగ్ ప్రాంతాల నుంచి పోలీసులు భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఫ్రీ బస్సులపై ప్రచారం లేకపోవడంతో ఎక్కువ మంది గోల్కొండ కోటకు కాలినడకన చేరుకున్నారు.

కనకాల కట్టమైసమ్మ అమ్మవారికి తొలి బోనం

రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్ బండ్ కనకాల కట్టమైసమ్మ అమ్మవారికి ఆదివారం తొలిబోనం సమర్పించారు. ముఖ్య అతిథులుగా మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ముఠా జయసింహ హాజరై ప్రారంభించారు. రాష్ట్ర అధ్యక్షుడు నడికుడ జయంత్‌రావు, ప్రధాన కార్యదర్శి దయానంద్, కోశాధికారి రాజలింగం, ఉత్సవ కమిటీ కన్వీనర్ ఎగిరిశెట్టి వీరయ్య, రాధారావు , రేపాక రాంబాబు, గోవర్ధన్, శంకర్ పాల్గొన్నారు. **- చిక్కడపల్లి**

సబ్జీమండీ.. బోనాలకు రావాలి

సబ్జీమండీలోని నల్ల పోచమ్మ, మహంకాళి దేవి ఆలయాల కమిటీ ప్రతినిధులు బోనాల ఆహ్వానపత్రాన్ని మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖకు అందజేశారు. ఉత్సవాల బ్రోచర్‌ను మంత్రుల చేతులమీదుగా ఆవిష్కరించారు. మంత్రులు రూ. 11 లక్షల చెక్కును నిర్వాహకులకు అందజేశారు. ఎంపీ మందడి అనిల్‌కుమార్ యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఆలయ కమిటీ నిర్వాహకులు కుడుముల రాకేశ్, కట్టా శ్రీనివాస్, జలగరి వేణు, కట్టా నర్సింగ్ రావు, అవిశెట్టి శ్యాంసుందర్, గాండ్ల నిరంజన్ బాబు పాల్గొన్నారు. **- కార్వాన్**

తొట్టెల ఊరేగింపులో జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయ సలహాదారు సిరుగుమల్లె రాజువస్తాద్, ఆలయం గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్‌కుమార్, సభ్యులు కె.చంటిబాబు, శోభారాణి పాండే, రేణుక, ఎన్. శ్రీకాంత్, గరిశె నరేశ్, అనిల్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు గోవింద్‌రాజ్, ఆరెళ్ల జగదీశ్‌యాదవ్, ఎన్.చంద్రకాంత్ పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

కుమ్మరుల బోనం ఎత్తిన ఎమ్మెల్యేలు

గోల్కొండ కోట జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం ప్రారంభమైన ఆషాఢ తొలిబోనం పూజ సందర్భంగా తెలంగాణ కుమ్మరుల సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి 501 బోనాలను మహిళలు సమర్పించారు. కుమ్మరుల సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్ పాల్గొని బోనం ఎత్తుకుని సందడి చేశారు. ఆయనతో పాటు ఆర్మూరు ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి కూడా బోనం ఎత్తుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరుల సంఘం నాయకులు కొల్లూరి అనిల్ కుమార్, విజయ్‌కుమార్, కె. శంకర్, కె. కృష్ణ , దామా సత్యనారాయణ, రాంచందర్ పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

గుడి కమాన్ ప్రారంభం

బోనాలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. కవాడిగూడ డివిజన్ సింగాడికుంట బస్తీలో రేణుక ఎల్లమ్మ, నాగ దేవతల గుడికి నూతనంగా నిర్మించిన కమాన్‌ను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ నాయకులు వల్లాల శ్రీనివాస్, నాయకులు ప్రవీణ్, వల్లాల రవి, ఎల్లేశ్, శ్రీకాంత్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, సాయి చాణిక్య రెడ్డి, శ్రీనివాస్, రాము, మహేశ్, బస్తీవాసులు పాల్గొన్నారు.

- చిక్కడపల్లి

మహంకాళి ఎల్లమ్మకు ఆదివారం కులవృత్తుల సంఘం ఆధ్వర్యంలో బోనాలను సమర్పించారు. నర్సింగ్ రావు, శివశంకర్, ప్రసాద్, శ్రీధర్, రాజు పాల్గొన్నారు.
– మెహిదీపట్నం

నాంపల్లి కోర్టు ఆవరణలో కోర్టు ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో బోనాలను ఘనంగా నిర్వహించారు. కోర్టు మహిళా సిబ్బంది అమ్మవారికి బోనం సమర్పించారు. ఉద్యోగ సంఘం అధ్యక్షుడు శ్రీధర్, సభ్యులు, సిబ్బంది సహకరించారు. నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి మామిడాల రమేశ్, డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది డి. అనంత రఘు, కోశాధికారి లడ్డ పాల్గొన్నారు.

- నాంపల్లి కోర్టులు, (నమస్తే తెలంగాణ)

తిలక్‌నగర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ ఆందోల్ మైసమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం బోనం పూజలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డి, యూత్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

- అంబర్‌పేట

పోస్టర్ ఆవిష్కరణ..

గోల్కొండ కోట శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి 11వ కల్లు ఘటం సాక కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు బబ్బురి భిక్షపతిగౌడ్, పజాల నరసింహగౌడ్, బింగి ఇందిరాగౌడ్ పాల్గొన్నారు. **- చిక్కడపల్లి**

సత్కారం..

సమాజ హితమే లక్ష్యంగా నిర్మాణాత్మక రచనలు సాగించిన కవి ఆచార్య కొలకలూరి ఇనాక్ అని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో జరుగుతున్న పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ సాహితీ సమాలోచన సప్తాహం కార్యక్రమంలో భాగంగా ఏడో రోజు ఇనాక్ అనువాద సాహిత్యంపై ప్రసంగ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న దత్తాత్రేయ ఆచార్య ఇనాక్‌ను సత్కరించి ప్రసంగించారు. గానసభ అధ్యక్షుడు వీఎస్ కళా జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ దీర్ఘాశి విజయభాస్కర్, ఆచార్య ఖాసిం, జంగంరావ్‌గౌడ్, డాక్టర్ జీవీ రత్నాకర్, సీతారత్నం, సంయుక్త పాల్గొన్నారు.

- ముషీరాబాద్

సముద్ర నానీలు పుస్తకావిష్కరణ

రాష్ట్ర ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో శివకృష్ణ కొక్కుల రచించిన సముద్ర నానీలు పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాహితీవేత్త తెలుగు యూనివర్సిటీ పూర్వ వైస్‌చాన్సలర్ ఆచార్య ఎన్. గోపి విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కిన్నెర ఆర్ట్స్ వ్యవస్థాపకుడు ముద్దాళి రఘురాం పాల్గొన్నారు.

- రవీంద్రభారతి

శ్రీనివాసం భజే పుస్తక పరిచయం

చేయూత ఫౌండేషన్, వేద విజ్ఞానశాస్త్ర వాఙ్మయ అధ్యయన, అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో శ్రీ నివాసం భజే పుస్తక పరిచయ మహోత్సవాన్ని నిర్వహించారు. గాయకుడు సీహెచ్ త్రినాథరావు ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ కొమ్మినేని సత్యనారాయణ, డాక్టర్ కె. విజయలక్ష్మికి జీవన సాఫల్య పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో ఎం. కృష్ణశర్మ, ఎర్రం రాజు, ఎంఆర్‌కె శర్మ, వెంకటరమణ, నరసింహారావు, రామాచారి, సత్యనారాయణ, కృష్ణారెడ్డి, దైవజ్ఞశర్మ, కామేశ్వరరావు, కేతరాజు వరలక్ష్మి పాల్గొన్నారు.

- ముషీరాబాద్

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రాంనగర్ చౌరస్తా వద్ద ఆ సంఘం నేతలు ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి గజ్జెల రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘం నేత గండి కృష్ణ పాల్గొని జెండాను ఆవిష్కరించగా రోషన్ వినయ్‌రావు, చిలుక ఎల్లయ్య, నరసింహారావు, దుర్గాప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు. **- ముషీరాబాద్, జూలై 7**

తొలిపూజలో పాల్గొన్న జోగిని శ్యామల

గోల్కొండ ఎల్లమ్మ ఆలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో జోగిని శ్యామల పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. కులవృత్తుల సంఘం అధ్యక్షుడు బి.సాయిబాబాచారి, నాయకులు శ్రీకాంత్‌చారి, పూజారి సురేశ్‌చారి పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

ప్రశాంతంగా పరీక్షలు

పర్యవేక్షిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మణ్ నాయక్

సుల్తాన్‌బజార్, జూలై 7: మాసబ్ ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలలో ఆదివారం ఉదయం నిర్వహించిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పర్సనల్ అసిస్టెంట్ ఈపీఎఫ్‌వో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పరీక్షలకు 168 మంది విద్యార్థులకు గాను 46 మంది, మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షలో 168 మందికి గాను 24 మంది హాజరయ్యారని ఆదివారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యం

కార్వాన్, జూలై 7 : టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో డ్రైవర్ కనిపించకుండా పోయాడు. ఏఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం.. జిల్రా సాబేర్ నగర్‌లో నివసించే శాకీర్ బిన్ అవస్ ఆటో డ్రైవర్. గత జూన్ 29న ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎరుకల జాతిని దత్తత తీసుకోవాలి

రవీంద్రభారతి, జూలై 7 : తెలంగాణ ఎరుకల జాతిని సీఎం రేవంత్‌రెడ్డి దత్తత తీసుకోవాలని తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేసింది. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ఆదివాసీ, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు మాట్లాడుతూ.. ఎరుకల జాతి అభివృద్ధి కోసం ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమొగులయ్య, మాదిగాని ఎల్లయ్య, మదన్, సాయిరాం, సంజీవ్ పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

మహిళలకు అండగా నిలిచేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు. తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కాన్ఫడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ స్త్రీ సేవా సంస్థ ప్రారభోత్సవ కార్యక్రమం ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ జి. శోభాపేరిన్ దేవి, హేమలత, సాహితీనిధి చైర్‌పర్సన్ బోయి హైమావతి భీమన్న, రామచంద్రయ్య, భవాని, డాక్టర్ వెంకరాంరెడ్డి, గైనకాలజిస్ట్ పి. మంగళ పాల్గొన్నారు.

- చిక్కడపల్లి

150 మంది మృతికి బీజేపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి

రవీంద్రభారతి, జూలై 7 : ఉత్తర ప్రదేశ్‌లోని హత్రాస్‌లో బోలే బాబా సత్సంగ్ కార్యక్రమంలో 150 మంది పౌరుల మరణానికి యోగి ఆదిత్యనాథ్ బీజేపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం డీబీబీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడారు. దళిత బహుజన నేతలు పాల్గొన్నారు.

14న ఆదర్శ దంపతులకు పురస్కారాలు ప్రదానం

చిక్కడపల్లి, జూలై 7 : ఆల్‌ది బెస్ట్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో 14న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కులాంతర, మతాంతర దంపతులకు పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఇ.సూర్యసుద, సూర్యవంశీ తెలిపారు. 60 జంటలకు పురస్కారాలను ప్రదానం చేయన్నుట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న దంపతులు 96523 47207లో సంప్రదించాలని కోరారు.

రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం

ముషీరాబాద్, జూలై 7: భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) తెలంగాణ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం ఆదివారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీయుసీఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సంజయ్ సింఘ్వీ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, ఉపాధ్యక్షులు ఎస్ఎల్ పద్మ, హన్మేశ్, నరేందర్, సహాయ కార్యదర్శులు రాజన్న, రామయ్య, వెంకటేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన మధురగీతాలు

ముషీరాబాద్, జూలై 7: సుమాస్ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన మధురగీతాల విభావరి అలరించింది. అన్నమయ్య కళా సమితి ఫౌండర్ గండేపల్లి సుమలత ఆధ్వర్యంలో గాయకులు ఆలపించిన మధురగీతాలు రంజింప చేశాయి. కార్యక్రమంలో సంగీత దర్శకుడు స్వర వీణపాణి ముఖ్యఅతిథిగా పాల్గొని గాయకులను సత్కరించగా పి.రవివర్మ, గిరిధర్ రావు, ఉషారాణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

వృద్ధుడు మృతి

కాచిగూడ, జూలై 7: అనారోగ్యంతో రైల్వేస్టేషన్‌లో వృద్ధుడు మృతి చెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు (65) శివరాంపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం చివర్లో కొన్ని రోజులుగా అనారోగ్యంగా ఉంటూ ఆదివారం మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు. మృతుడి ఒంటిపై నషం రంగు చొక్క, గోధుమ రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.4 ఉన్నట్లు పేర్కొన్నారు. కేసును కాచిగూడ రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడు అదృశ్యం

కాచిగూడ రైల్వేస్టేషన్ ఆవరణలో ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. కాచిగూడ ఎస్సై నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్‌లోని సూర్యనగర్‌కాలనీకి చెందిన లచ్చయ్య కుమారుడు సభావత్ రాజేశ్ పైవేటు ఉద్యోగి. 5వ తేదీన రాజేశ్ స్నేహితులు సాయి, తేజ, అబ్బుతో డబ్బుల విషయం మాట్లాడేది ఉందని కాచిగూడ రైల్వేస్టేషన్‌కు రమ్మన్నారు. రాజేశ్ రైల్వేస్టేషన్‌కు వచ్చి డబ్బులు విషయం మాట్లాడుతుండగా అక్కడి నుంచి రాజేశ్ అదృశ్యమయ్యాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, స్నేహితుల ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో 6 న ఉప్పల్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని, తదుపరి విచారణ నిమిత్తం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. సోదరుడు సూర్య సభావత్ ఫిర్యాదు మేరకు ఆదివారం మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ పోలీసులు తెలిపారు.

శ్మశానవాటిలో దొంగలు

గోల్నాక డివిజన్ హర్రస్‌పెంటలోని శ్మశానవాటిలో దొంగలు చొరబడి విలువైన వస్తువులను దొంగిలించినట్లు శ్మశానవాటిన అధ్యక్షుడు ఎస్.గోపాల్‌రావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. కొన్ని నెలలుగా గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి సమయంలో శ్మశానవాటికలోకి వచ్చి గంజాయి సేవిస్తున్నారని, సిబ్బంది మందలిస్తే దాడులు చేస్తూ గాయపరుస్తున్నారని వెల్లడించారు. రెండు రోజుల క్రితం శ్మశానవాటిలోని సీసీ కెమెరాలు, పారలు, గంపలు, విలువైన సామగ్రిని దొంగిలించారని పేర్కొన్నారు. విషయాన్ని కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. దొంగలను పట్టుకుని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.